జై మార్కండేయ జై భావనాఋషి జై జై పద్మశాలి



# అఖిల భారత పద్మశాలి సంఘం

ఆఫీసు : 3-5-80, పద్మశాలి భవన్, రాజమొహల్లా,
నారాయణగూడ, హైద్రాబాద్ - 500 029. (ఆం.ప్ర.)
ఫోన్ నెం. : 040-24755559 & 040-24751840



## ప్లాటినం జూబ్లి సెలబ్రేషన్స్

### ఓ పద్మశాలి రా! కదలిరా!

భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక మరియు వివిధ రంగాలపై కుల వ్యవస్థ ప్రభావము మనందరికి తెలిసిందే. మన దేశములో పద్మశాలి కులం సంఖ్యా పరంగా అతి పెద్ద సంఖ్య కలిగి ఉండి ఏ రంగములోను మనం చెప్పుకోదగినంత ప్రగతిని సాధించలేకపోయాం. మన కులంలో ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు కాదగినంత సమర్థత కలిగి ఉండి కూడా కేంద్ర మంత్రి వర్గంలో కనీసం ఒక్క మంత్రి లేడు, రాష్ట్ర మంత్రి వర్గాలలో అడపా, దడపా ఒక మంత్రి ఉన్నా అతను నిలదొక్కుకోలేని పరిస్థితులలో పదవిలో కొనసాగలేకపోతున్నారు.

మన కులంలో అంబానీలు, టాటాలు, బిర్లాలు, కాదగినంత సమర్థత కలిగిన వారుండి కూడా ఆర్థిక అవకాశాలను వినియోగించుకోలేకున్నారు. మన కులంలో ఎంతో మంది ప్రతిభావంతులు, విద్యావేత్తలు ఉన్నప్పటికి విద్యా రంగంపై పట్టు సాధించలేక పోయారు. ఇంకా చెప్పాలంటే అన్ని రంగాలలో మన ఉనికి నామ మాత్రంగా ఉంది.

మన పద్మశాలి కులానికి మన పూర్వులు ముందుచూపుతో 1921 సం॥లోనే అఖిల భారత పద్మశాలి సంఘాన్ని స్థాపించి పద్మశాలి సమాజాన్ని జాగృత పరచి అన్ని రంగాలలో ముందుకు వెళ్లడానికి పునాదులు వేశారు. కాని మనం ఆశించినంత ప్రగతిని సాధించలేకపోయాం. దీనికి ముఖ్య కారణం మనలో చొరవలోపించడం, అవకాశాలను సకాలంలో అందిపుచ్చుకోలేక పోవడం, గ్రామ స్థాయి వరకు ఉన్న మన పద్మశాలి సంఘాలతో వివిధ స్థాయిలలో ఉన్న సంఘాలకు అనుసంధానం పటిష్టంగా లేకపోవడం, యింకా మనం మన కుల వృత్తి చేనేత మరియు పవర్‌లూం పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్న మన వారి పరిస్థితులను మెరుగు పరచలేక పోవడం, మనం సమిష్టిగా సమస్యలపై ఆందోళన చేయలేక పోవడం, యింకా ఎన్నో..................

ఇప్పుడైనా మన మన బలహీనతలను వదలి, సమిష్టిగా ఆలోచించి ఆందోళన పథంలో సాగాలి. మన కులం యొక్క సమిష్టి ఆశలను ఫలప్రదం చేసుకోవాలి. ఇందుకు సరియైన సమయం ఆసన్నమైనది.

మన అఖిల భారత పద్మశాలి సంఘం నిర్మాణం (50) సం॥లు పూర్తి అయిన తరువాత డైమండ్ జూబ్లి సలబ్రేషన్స్ జరపాలని కీ.శే. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి గారు తలపెట్టినారు. తరువాత ప్లాటినం జూబ్లి సెలబ్రేషన్స్‌గా రూపాంతరం చెందింది. ఇప్పటికి 9 దశాబ్దాలు పూర్తి అయినాయి. ఇప్పుడైనా మన సంఘ ఆశయాల సాధనదిశగా ప్లాటినం జూబ్లి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించాలని అఖిల భారత పద్మశాలి సంఘం వర్కింగ్ కమిటి సమావేశం తేది 19-1-2013 న నిర్ణయించింది.

....2

ఈ 90 వసంతాల మహోత్సవం తేది 22 డిసెంబర్, 2013 న హైదరాబాద్‌లో జరపాలని నిర్ణయించడమైనది. ప్లాటీనం జూబ్లి సెలబ్రేషన్స్ నిర్వహణకు గాను శ్రీ జి. రామమూర్తి పద్మశాలి (అధ్యక్షులు, అఖిల భారత పద్మశాలి సంఘం) ముఖ్య సలహాదారులుగా, శ్రీ గోశిక యాదగిరి పద్మశాలి (అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం) చైర్మెన్ గా, శ్రీ కందగట్ల స్వామి పద్మశాలి (కోశాధికారి,అఖిల భారత పద్మశాలి సంఘం) ట్రెజరర్‌గా, శ్రీ శ్రీధర్ సుంకుర్‌వార్ పద్మశాలి (ప్రధాన కార్యదర్శి, అఖిల భారత పద్మశాలి సంఘం) సెక్రెటరీ జనరల్ గాను కోర్ కమిటీని నియమించింది. తరువాత మరి కొంత మంది ప్రముఖ కార్యనిర్వాహకులతో రిసెప్షన్ కమిటీ విస్తృత పరచబడినది.

## నవ (9) దశాబ్ధాల ఉత్సవం ముఖ్య ఆశయాలు :

1) ప్రతిభాశీలురైన పద్మశాలి వంశములో జన్మించినందుకు గర్వించేలా పద్మశాలీయులందరూ ఏకతా భావనతో ముందుకు సాగేలా చేయుట.

2) 90 వసంతాల పద్మశాలి సంఘాల పయనంలోని ముఖ్య ఘట్టాలను మరియు పద్మశాలి కులంలోని ప్రముఖుల పరిచయాలను భావితరాలకు గుర్తుండేలా 'జ్ఞాపిక సంచిక' (సావనీర్) ను ప్రచురించుట.

3) అఖిల భారత పద్మశాలి సంఘం 1921 సం॥లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలోని "పుల్లంపేట"లో ఒక స్మారక స్థూపాన్ని నిర్మించుట.

4) దేశ విదేశాలలోగల ప్రజ్ఞావంతులైన పేరెన్నికగన్న పద్మశాలీలను సత్కరించుట.

5) ప్రతి ప్రాంత సంఘాల కార్యాలయాలు పట్టణాలలో ప్రత్యేక సభలు నిర్వహించుట.

6) హైదరాబాద్ మహానగరములో డిసెంబర్ 22, 2013 నాడు పద్మశాలి మహాసభను 10లక్షల మందితో శోభాయమానంగా నిర్వహించుట.

7) అఖిల భారత పద్మశాలి సంఘం మరియు ప్రతి ప్రాంత పద్మశాలి సంఘాల కార్యకలాపాల నిర్వహణకు మరియు హైద్రాబాద్‌కు విచ్చేయు పద్మశాలీయుల నివాస సౌకర్యార్థం బహుళ ప్రయోజన సముదాయాన్ని నిర్మించుట.

ఈ ఆశయాల సాధన మీ సహకారము లేనిదే సాగదు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాలను దిగ్విజయం చేయడానికి మీ వంతు ఆర్థిక సహాయాన్ని విరివిగా అందించాలని అభ్యర్థించుచున్నాము మరియు "సావనీరు"లో ప్రచురణల కొరకు "ప్రకటనలు" ఇప్పించవలసినదిగా కోరుచున్నాము మరియు సంఘ నిర్మాణము నుంచి నేటి వరకు సాగిన అఖిల భారత పద్మశాలి సంఘ ప్రస్థానములో మీ అనుభవాలను వ్యాసాల రూపంలో వివిధ స్థాయిలలోని సంఘాల ముఖ్య కార్యకలాపాలను, సంక్షిప్త నివేదికలను భావితరాలకు అందించడానికి సావనీరులో ప్రచురించుట కొరకు పంపమని మనవి చేయుచున్నాము. మరి ముఖ్యముగా డిసెంబర్ 22, 2013 న తలపెట్టిన ప్లాటీనం జూబ్లి ఉత్సవాల సభకు 10 లక్షల మంది పద్మశాలీయులు మహాప్రదర్శనలో ప్రతి గ్రామము నుండి, పట్టణము నుండి, జిల్లాల నుండి, వేల సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమములో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా మనవి చేయుచున్నాము.

**గోశిక యాదగిరి పద్మశాలి**
(అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం)
**చైర్మెన్**
**ప్లాటీనం జూబ్లి సెలబ్రేషన్స్ కమిటీ**
**మరియు కార్యవర్గము**

హైద్రాబాద్,
తేది : 31-5-2013